ECHO OF HIS CALL

ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

₹ 10/-

India's National Spiritual Newspaper

16 Languages

1969 to 2029 ECHO OF HIS CALL SINCE 1969

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Hon. Editor-in-Chief: REV. DR. ANGELINE SELVAKUMARI HENRY

Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 NOVEMBER No. 12

THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 46:1-7

1. దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో అయన నమ్ముకొనదగిన సహాయకుడు

2. కావున భూమి మార్పు పొందినను కదిపబడ్డ పర్వతములు మునిగినను

3. వాటి జలములు ఘోషించుచు నురుగు కట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము

4. ఒక నది కలదు, దాని కాలువలు దేవుని పట్టణమును సర్వోన్నతుని మందిరపు పరిశుద్ధ స్థలమును సంతోషపరచుచున్నవి.

5. దేవుడు ఆ పట్టణములో నున్నాడు దానికి చలనము లేదు అరుణోదయమున దేవుడు వారికి సహాయము చేయుచున్నాడు.

6. జనములు ఘోషించుచున్నవి రాజ్యములు కదలుచున్నవి అయన తన కంఠధ్వని వినిపించగా భూమి కరగిపోవుచున్నది.

7. సైన్యముల కధిపతియగు యెహోవా మనకు తోడైయున్నాడు యాకోబుయొక్క దేవుడు మనకు ఆశ్రయమైయున్నాడు.



మీరు ఒక ఆశ్రయపురమును కలిగియున్నారు! వెనుకకు తిరిగి చూడవద్దు!

YOU HAVE A REFUGE! DONT LOOK BACK!

పిస్టర్ ఏంజలిన్



మన తండ్రియైన దేవుని నుండియు మరియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు అనగా మన పాపముల కొరకు తన్ను తాను అప్పగించుకొని మరియు సాతాను తంత్రములనుండి మనలను విడిపించిన వాని నుండి కృప మరియు సమాధానములు కలుగునుగాక. అయన మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో అయన నమ్ముకొనదగిన సహాయకుడు.

మా ప్రతిధ్వనించు పిలుపు విస్తరించబడిన కుటుంబములో మీరు భాగస్థులైయున్నందుకు మీకు వందనములు. ఈ మాసపత్రిక ద్వారా ప్రతి నెల మీతో సంబంధము కలిగియుండు అధిక్యతను బట్టి మేము ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము.

ఈ మాసపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే, మేము మీ నుండి స్పందనను వినుటకు ఇష్టపడుచున్నాము. మీ పొక్కములు, ఆలోచనలు మరియు సూచనలను మాతో పంచుకొనండి. మీ ప్రోత్సాహము మాకు ఎంతో విలువైనది.

దేవుడు మన ఆశ్రయము!

దేవునిలో క్షేమము, బలము మరియు నిరీక్షణను కనుగొనుట. అయినప్పటికి చీకటి కథ యొక్క ముగింపు కాదు. దేవుడు మాట్లాడినప్పుడు, వెలుగు చీకటిలోనికి ప్రవేశించెను.

తరువాయి భాగము 32 పేజిలో

ప్రతిధ్వనించు పిలుపు



క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత

2 నిమిషముల వర్తమానము!

ఇంగ్లీషు, హిందీ భాషలలో- 1 AM

తమిళము మరియు తెలుగు భాషలలో - 2 AM

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము 8:30 మరియు 6 PM

మీరు ఆశీర్వదించబడితినట్లయితే దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మీరు ప్రేమించి మరియు లక్షణంచేయువారితో షేర్ చేయండి.

ECHO OF HIS CALL - (Marching towards 60th year)

from your dearly beloved brother...





Founders

మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధించుచున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline Selvakumari Henry, M.A., M.Sc., M.Ed.
CONTRIBUTING EDITOR
Sis. Andrea Christmas Henry
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
EX ADMINISTRATOR
Sis. Jesy Veena Sam
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Sis. Sajini Cherian
Rev. Dr. J. John Rajarathnam, B.E.S., B.D., M.Th.
Rev. Dr. K.R. Rajasekaran
Adv. N. Balaji, B.Com., M.L.
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293
Cell : (+91) 98410 71852, 98412 71858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

> మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత పొందుదురు నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి వారు సంతోషింతురు వారు తమ దేశములో రెట్టింపుభాగమునకు కర్తలగుదురు నిత్యానందము వారికి కలుగును. - యెషయా 61:7.

ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క మధురమైన నామములో మీకు శుభములు! ప్రతిధ్వనింపచేయు యొక్క ఈ సంచికను చదువుచున్నందుకు మీకు వందనములు. దేవుడు దివ్వెలను దీవించునుగాక!



నా ప్రియమైన భార్య శ్రీమతి జెస్సీ వీణ శ్యామ్ దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి తరువాత నవంబర్ 20వ తేదిన 2026 రాత్రి 10 గంటల 30 నిమిషములకు మహిమలో ప్రవేశించారు. గత 52 సంవత్సరములు నాతో కలసి మన ప్రభువును సన్మానముగా సేవించుచుండెను. ఆమె తన పరుగుపందెమును విజయవంతముగా ముగించుకున్నది. ఆకాశమండలములో మనము ఆమెను త్వరగా కలుస్తాము. నాతో కలసి అర్థవంతమైన జీవితము జీవించినందుకు మన దేవుని స్తుతిద్దాము. నా భావములను తెలియజేయుటకు మాటలు లేవు.

మా మనుమరాలు నవోదరి. అండ్రెయ క్రిస్టమస్ హెన్రీ మరియు మా కుమార్తె ఏంజెలిన్ సెల్వకుమారి హెన్రీ ప్రతిధ్వనింప పిలుపు యొక్క భవిష్యత్తు పరిచర్యను కొనసాగించుటకు పరిపాలన బోర్డుచేత నియుంచబడ్డారు. అధికారిక లాంచనాలు పూర్తి అయ్యే వరకు నేను వారికి సహాయము చేయుచున్నాను.



రెవరెండ్. డాక్టర్. యమ్ పుత్తు, చైర్మెన్, సోదరుడు. మోజెస్ (మనుమడు), పాస్టర్ శ్యామ్, సోదరి. అండ్రెయ మరియు రెవరెండ్. ఏంజెలిన్



యేసు కుటుంబము - మధురమైన సమాధానము అనే బైబిల్‌క్రింద మా ప్రధాన సంఘములో మేము అద్భుతమైన పరిచర్యను సెప్టెంబర్ 26వ తేదిన



ఉదయము 9:30 నిమిషముల నుండి మధ్యాహ్నము 2:30 నిమిషముల వరకు కలిగియుంటివి. దాదాపు 100 మంది పురుషులు మరియు స్త్రీలు హాజరయ్యారు. మా నెహెమ్యా బైబిల్ కళాశాలల ప్రిన్సిపాల్, రెవ. డాక్టర్. జె. జాన్ రాజరత్నమ్ గారు ముఖ్యమైన వ్యక్తిగా హాజరయ్యారు. నూతన అభిషేకముతో అందరు నిజముగా ఆశీర్వదించబడ్డారు.

ప్రతిధ్వనించుసిలువ పరిచర్యలతో మీరు నిలిచి ప్రార్థించుచున్నందుకు మేము ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము. దయచేసి నిరంతరము దానిని కొనసాగించుము. దేవుడు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించునుగాక!

క్రీస్తుయేసునందు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్.
E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

దేవుని పేర్లు

బైబిల్ మనకు దేవుడిని అనేక పేర్లు మరియు టైటిల్స్ ద్వారా బయలుపరుస్తుంది, ప్రతిది అయన లక్షణము, స్వభావము మరియు తన ప్రజలతో సంబంధమును గురించి బయలుపరుస్తుంది.

దేవుని గురించి నన్ను ప్రత్యేకముగా ఆకర్షించిన ఒక వర్ణన ఏదనగా:

ఆయన మన ఆశ్రయము

ఇతర భాషలలో ఎన్ని వేరు వేరు వ్యక్తీకరణలు ఉపయోగించబడ్డాయో నాకు తెలియదు, అయితే తమిళ బైబిలులో, ఆశ్రయదుర్గము అనే భావన చక్కగా కొన్ని మాటల ద్వారా తెలియజేయబడినది ఆ మాటలేవనగా మరైవిడమ్, పుగలిడమ్, మరియు అడైకలమ్- దాగుచోటు, ఆశ్రయమును ఇచ్చు స్థలము, క్షేమము కలిగించు స్థలము, మరియు మనము పూర్తిగా కప్పబడిన మరియు కాపాడబడిన స్థలము.

ప్రమాదము సమీపించుచున్నప్పుడు ఒక వ్యక్తి పారిపోవు స్థలమే ఆశ్రయపురము- క్షేమమును, ఆశ్రయమును మరియు రాబోయే వినాశ నుండి కాపాడు స్థలము.

మన దేవుని గురించి ఎంతటి చక్కని చిత్రము ఇది?

మన బట్టు ఉన్న సమస్తము అనిశ్చితిలో ఉన్నప్పుడు, దేవుడు మన సురక్షిత స్థలముగా నిలిచియుంటాడు.

దేవుడు మన ఆశ్రయదుర్గముగా ఉండుటను గురించి బైబిల్ ఏమి సెలవిచ్చుచున్నది?

బైబిల్ తరచుగా మనకు జ్ఞాపకము చేయునదేమనగా దేవుడు మన ఆశ్రయదుర్గము:

ఆయనే నా ఆశ్రయదుర్గము ఆయనే నా రక్షణకర్త ఎత్తయిన నా కోట ఆయనే, నేను అంతగా కదలింపబడను (కీర్తన 62:2)

దేవుడు మనకు ఆశ్రయమును దుర్గముగై యున్నాడు ఆపత్కాలములో అయన నమ్ముకొనదగిన సహాయకుడు (కీర్తన 46:1).

- ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవానుగూర్చి చెప్పుచున్నాను. కీర్తనలు 91:2.

జనులారా, యెల్లప్పుడు ఆయనయందు నమ్మికయుంచుడి ఆయన సన్నిధిని మీ హృదయములు కుమ్మరించుడి దేవుడు మనకు ఆశ్రయము (కీర్తనలు 62:8)

యెహోవా ఉత్తముడు, శ్రమ దినమందు అయన ఆశ్రయదుర్గము, తనయందు నమ్మికయుంచువారిని అయన ఎరుగును. నహూము 1:7

యెహోవా నామము బలమైన దుర్గము నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును. సామెతలు 18:10

దేవుని మాటలన్నియు పుటము పెట్టబడినవే అయనను ఆశ్రయించువారికి అయన కేడెము - సామెతలు 30:5

ఎంతటి ఆశ్చర్యకరమైన నిశ్చయత?

దేవుడు అంటే మనము అప్పుడప్పుడు మాత్రమే ఆశ్రయించగలిగే వ్యక్తి కాదు. అయన అన్ని సమయములలో మన ఆశ్రయదుర్గమై యున్నాడు.

వ్యక్తిగత ప్రశ్న!

మనలో ఎంతమంది నిజముగా చెప్పగలరు:

అయన నా ఆశ్రయపురము. అయనే నా ఆశ్రయపురము? అని

నేను ఈ సత్యముమీద ధ్యానించుచున్నప్పుడు, దేవుడు మనకు ఆశ్రయముగా ఉన్నాడనే దృశ్యం ఎంత శక్తివంతమైనదో, ఎంత భరోసానిచ్చేదో మాటి నేను ముగ్ధురాలనయ్యాను.

పాత నిబంధనలో వివరించబడిన ఆశ్రయపుర పట్టణములను ఇది నాకు జ్ఞాపకము చేసినది. ఈ పట్టణములను గురించి నేను ఎక్కువగా అధ్యయనము చేసినప్పుడు, మన ప్రభువైన యేసుక్రీస్తయందు మనము కలిగియున్న అద్భుతమైన ఆశ్రయపురమును ఎంతో ఎక్కువగా మెచ్చుకొనుటకు నేను ప్రారంభించాను.

ఆశ్రయపుర పట్టణములు!

ఇశ్రాయేలు గోత్రములకు దేవుడు వాగ్దాన భూమిని ఇచ్చినప్పుడు, లేవీయులు ఇతర గోత్రములవలె భూభాగమునకు సంబంధించిన వారసత్వమును పొందుకొనలేదు. ప్రభువే వారి స్వాస్థ్యము. యెహోషువ 18:7.

ఏది ఏమైనా, ప్రతి గోత్రము లేవీయులకొరకు వారి భూభాగములోనుండి ఒక వంతును కేటాయించాలి. ఇశ్రాయేలు భూభాగాలంతటా వారికి పట్టణములు ఇవ్వబడ్డాయి. అన్ని కలిపి, వారు 48 పట్టణములు మరియు వీటిలో 6 ఆశ్రయపుర పట్టణములుగా కేటాయించబడ్డాయి.

ఈ ఆరు నగరాలు దేశమంతటా వ్యూహాత్మకంగా విస్తరించి ఉన్నాయి గనుక అపాయములో ఉన్న వ్యక్తి అసాధ్యమైన దూర ప్రయాణము చేయకుండ సమీపమునా ఉన్న ఆశ్రయపురమును చేరవచ్చును.

ఆశ్రయపుర పట్టణముల యొక్క ఉద్దేశము:

సంఖ్యాకాండము 35:22-28 ఈ పట్టణముల ఉద్దేశమును వివరించును.

ఉద్దేశపూర్వకముగా కాకుండ ఒక వ్యక్తి మరొక వ్యక్తి చావునకు కారణమగు పరిస్థితులు ఉంటాయి. అటువంటి పరిస్థితిలో, మరణమునకు బాధ్యుడైన వ్యక్తి పట్టణములలో ఒక ఆశ్రయపురపట్టణమునకు పాత్యకు ప్రతిహత్యచేయు వ్యక్తినుండి పారిపోయి కాపుదలను పొందవచ్చును.

ప్రజలు మరణమునకు కారణమైన వ్యక్తిని మరియు ప్రతిహత్య చేయు వ్యక్తికి మధ్య తీర్పు తీర్చుతారు.

మరణము ప్రమాదవశాత్తు సంభవించినదని నిర్ధారణ అయితే, నరహంతకుడు ఆశ్రయపుర పట్టణములో సేవచేయుచున్న ప్రధానయాజకుడి మరణము వరకు నిలిచియుండగలడు.

ఏది ఏమైనా, ఒక ప్రాముఖ్యమైన చరతు ఉన్నది.

అతడు పట్టణ పరిహద్దులలోనే నిలిచియుండాలి.

ప్రధానయాజకుడు మరణానికి ముందే ఆశ్రయపుర పట్టణమును ఉద్దేశపూర్వకముగా విడిచిపెట్టినట్లయితే, అతడు ఎంతమాత్రము దాని కాపుదల క్రింద ఉండడు, రక్షమునకు ప్రతీకారము తీర్చుటనే వ్యక్తి ఎటువంటి దోషము లేకుండానే అతడిని చంపవచ్చు.

ప్రధానయాజకుడి మరణము తరువాత, నరహంతకుడు తన స్వంత ప్రదేశమునకు తిరిగి వెళ్లుటకు స్వతంత్రుడు.

ఎంతటి శక్తివంతమైన ఆశ్రయపుర చిత్రము ఇది!

ఆశ్రయపుర పట్టణముల నుండి మనము ఏమి నేర్చుకుంటాము?

1. అవి కాపుదలను అనుగ్రహించాయి.

ఆశ్రయపుర పట్టణములు అనుకోకుండ హత్యకు కారణమైన వ్యక్తిని ప్రతికార హత్య చేయు వ్యక్తి నుండి సరియైన తీర్పు చెలుపడు వరకు కాపాడుతుంది.

2. అవి క్షేమకరమైన స్థలమును అనుగ్రహించాయి.

ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి మరణమునకు కారణమైన వ్యక్తి, కాపుదల క్రింద పట్టణములో నిలిచియుండగలడు.

3. అవి ప్రవేశించుటకు అందుబాటులో ఉన్నాయి.

ఆరు ఆశ్రయపురములు దేశమంతట వ్యాపించియున్నాయి, దాని అవసరత ఉన్న ప్రతి ఒక్కరికి అది అందుబాటులో ఉంటుంది.

4. ఇశ్రాయేలీయులకు మాత్రమే కాకుండ ఇతరులకు కూడ అందుబాటులో ఉన్నాయి.

ఈ ఏర్పాటు కేవలము ఇశ్రాయేలీయులకు మాత్రమే కాకుండ వారి మధ్య నివసించు పరదేశులు మరియు యాత్రికులకు కూడ అందుబాటులో ఉన్నది.

5. కాపుదల పరిహద్దులను కలిగియున్నది.

పట్టణమునకు పరుగెత్తిన వ్యక్తి దాని పరిహద్దులలోనే నిలిచియుండాలి. పట్టణమును విడిచిపెట్టడము అనగా కాపుదల స్థలమును విడిచిపెట్టినట్లుగా అర్థము.

6. కాపుదల అనేది ప్రధానయాజకుడి జీవితముతో సంబంధము కలియున్నది.

సేవించుచున్న ప్రధానయాజకుడు మరణము చెందువరకు నరహంతకుడు ఆ పట్టణములో నిలిచియుండవచ్చు. దాని తరువాత, అతడు తన స్వాస్థ్యమునకు తిరిగి రావచ్చును.

ప్రమాదవశాత్తు మరణము తరువాత, తన ప్రాణమును కాపాడుకొనుట కొరకు ఒక వ్యక్తికి ఆశ్రయము గురించి మీరు ఊహించగలరా, కాపుదలను పొందుకొనుటకు ఒక పట్టణము ఉంది అని ఎరుగుటను ఊహించండి.

ఆరు ఆశ్రయపుర పట్టణములు!

దేవుడు ఆరు ఆశ్రయపుర పట్టణములను నియమించాడు, యొర్దాను నది ఒకప్రక్క మూడు మరియు మరొక ప్రక్క మూడు.

యొర్దానుకు పడమర

కేదేషు- ఉత్తర ప్రాంతములోని, నఫ్తాలి దేశ కొండమీద.

షెకెము- ఎఫ్రాయిము దేశ కొండమీద, కేంద్ర ప్రాంతము (గలిలయ).

హెబ్రోను (కిర్యాతు - అర్బా)- దక్షిణ ప్రాంతమందు, యూదా దేశ కొండమీద

యొర్దానుకు తూర్పు వైపున

బేజెర్- ఉత్తర ప్రాంతములోని బాషానులో. (మనష్షే గోత్రమునకు నియమించబడినది).

రిమ్మోదులోని రామోతు- గాదు గోత్ర భూభాగములో, కేంద్ర ప్రాంతమందు.

బెజెరు- దక్షిణ ప్రాంతములోని, రూబేను భూభాగములోని ఏరభూమి.

ఈ పట్టణములు ఉద్దేశపూర్వకముగా ఆయా స్థలములలో నియమించబడ్డాయి కావున ఆశ్రయపురము అందరికీ అందుబాటులో ఉంటుంది.

క్రొత్త నిబంధనలో ఆశ్రయపురము!

ఈరోజు విశ్వాసులైన మనకు ఈ ఆశ్రయపుర చిత్రము యొక్క అర్థము ఏమిటి?

మన అంతిమ ఆశ్రయపురము ప్రభువైన యేసుక్రీస్తే.

ఆశ్రయపుర పట్టణములు పాతనిబంధన క్రింద తాత్కాలిక కాపుదలను అనుగ్రహించాయి. అయితే ప్రభువైన యేసుక్రీస్తు మనకు అపరిమితమైన కాపుదానిని అనుగ్రహిస్తాడు.

ఆయన ప్రమాదవశాత్తు మరణించలేదు.

మన పాపములనుండి మనలను రక్షించుటకు ఆయన ఇష్టపూర్వకముగా తన ప్రాణమును ఇచ్చాడు.

అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. రోమా 5:8.

ప్రభువైన యేసుక్రీస్తు మరణమును జయించి తిరిగి లేచాడు!

భూలోకసంబంధమైన ప్రధానయాజకులవలెకాక, అనగా వీరి జీవితములు తుదకు ముగింపునకు వస్తాయి, అయితే మన కొప్ప ప్రధానయాజకుడు నిరంతరము నివసించును.

కాబట్టి, మన ఆశ్రయము తాత్కాలికమైనది కాదు

మన ఆశ్రయము నిత్యమైనది.

రోమా 6:9 పెలచిచ్చునదేమనగా:

మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయనమీద ప్రభుత్వము లేదనియు ఎరిగి, ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము.

ఎంతటి మహిమగల నిశ్చయత!

మనము ఇంకను పాపులమై యుండగానే ప్రభువైన యేసుక్రీస్తు మనకు ఆశ్రయమైనాడు- మనము దేవునికి దూరముగా మరియు ఆయన నుండి వేరుచేయబడినప్పుడు.

అయితే మనకు దూరముగానే నిలిచియుండాలని ఆయన కోరుకొనడము లేదు.

ఆయన దగ్గరకు మనము వెళ్లాలని ఆయన పిలుస్తున్నాడు.

మనము ఆయనయందు సంపూర్ణముగా విశ్వసించాలని మనలను పిలుస్తున్నాడు.

తరువాయి భాగము రెవ పేజిలో

యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్తులు

భరింపుటకు (గలతి 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6) ప్రార్థనా మనవులు

నవంబర్ 19 2026 నుండి 2026 డిశంబర్ 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

నవంబర్ 19. మా సమర్పణ కలిగిన సండేస్కూల్ టీచర్లను బట్టి

నవంబర్ 20. మా ప్రధాన సంఘము మరియు దాని శాఖసంఘములలో సండేస్కూలుయందు ఎక్కువ పిల్లలతో మమ్ములను ఆశీర్వదించు-మున్నందుకు.

నవంబర్ 21. మా వైద్యశాల పరిచర్యలో దేవుని అద్భుత కార్యములను బట్టి

నవంబర్ 22. మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికకు సహకరించుచున్న సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో మమ్ములను ఆశీర్వదించి-నందుకు.

నవంబర్ 23. నూతన ఉద్యోగులతో మా సంస్థను ఆశీర్వదించినందుకు.

నవంబర్ 24. నూతన విశ్వాసులతో మా సంఘమును ఆశీర్వదించినందుకు.

నవంబర్ 25. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, టీచర్లు, మరియు ఇతర సిబ్బందిని బట్టి.

నవంబర్ 26. పలురకములైన పరిచర్యల ద్వారా సువార్తను ప్రకటించుటకు మా సీనియర్ పాస్టర్ కలిగియున్న సమర్పణను బట్టి.

నవంబర్ 27. మా సిబ్బంది మరియు వారి కుటుంబములను ఆశీర్వదించి-నందుకు.

నవంబర్ 28. మా నిరంతర సహకారులు మరియు పరిచర్యలో వారి మరుకైన పాలుపంచులను బట్టి.

నవంబర్ 29. మా ఫీల్డు మిషనరీలు మరియు వారి కుటుంబములనుబట్టి

నవంబర్ 30. సువార్త చిననివారిని సువార్త ద్వారా చేరుటకు మాకు సమర్పణతో సహాయము చేయుచున్న మా మీడియా పరిచర్య (యూట్యూబ్) సిబ్బందిని బట్టి

డిశంబర్ 01. మా రాష్ట్ర కో - ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబ సభ్యులను బట్టి

డిశంబర్ 02. మా పరిచర్య అప్పులను తీర్చుచున్నందుకు.

డిశంబర్ 03. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు హెచ్మ్యా బైబిల్ కళాశాలను బట్టి.

✝ వీటి కొరకు ప్రార్థించుము.....

డిశంబర్ 04. మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబ సభ్యుల క్షేమము మరియు కాపుదల కొరకు

డిశంబర్ 05. మా దేశనివాసుందరి మధ్య ఐక్యత కొరకు

డిశంబర్ 06. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబముల క్షేమము కొరకు.

డిశంబర్ 07. రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు మరియు ప్రపంచములోని ప్రభుత్వ అధికారులందరి కొరకు

డిశంబర్ 08. మా హెచ్మ్యా బైబిల్ కళాశాలలు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు.

డిశంబర్ 09. త్యాగబోతుల మారుమనస్సు మరియు మత్తు పదార్థములకు బానిసలైనవారికొరకు

డిశంబర్ 10. భారతదేశములోని సువార్త అందని ప్రదేశములకు సువార్త చేరుటలో దేవుని వాత్సల్యము కొరకు.

డిశంబర్ 11. ప్రపంచమంతట ఉన్న సంఘములు మరియు కాపరులమీద దేవుని సమృద్ధి ఆశీర్వాదములకొరకు.

డిశంబర్ 12. మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబికుల ఆరోగ్యము మరియు క్షేమము కొరకు.

డిశంబర్ 13. మా క్రిస్మస్ కార్యక్రమము మరియు 2027వ సంవత్సర రాత్రి కార్యక్రమముకొరకు

డిశంబర్ 14. ప్రపంచమంతట ఉన్న దేశాల మధ్య యథార్థత కొరకు.

డిశంబర్ 15. ప్రపంచమంతట ఉన్న స్త్రీలు మరియు పిల్లల కొరకు.

డిశంబర్ 16. యౌవనుల మధ్య ఉన్న ఆత్మహత్య చేసుకోవాలనే ప్రేరేపణ కలిగిన ఆత్మను నిర్మూలించుటకు.

డిశంబర్ 17. మా సంస్థకు తగిన ఉద్యోగులు భర్తీచేయబడుట కొరకు.

డిశంబర్ 18. మా పరిచర్యల విస్తరణలు మరియు సువార్త ప్రపంచవ్యాప్తముగా ప్రకటించబడుట కొరకు.

4వ పేజీ తరువాయి భాగము

ఆయనను మన నివాసస్థలముగా, మన ఆశ్రయముగా, మన కోట, మరియు మన దుర్గముగా చేసుకోవాలని అయన మనలను పిలుస్తున్నాడు.

బైబిల్ చెలవిచ్చునదేమనగా:

యెహోవాయందు నమ్మికయుంచువారు కదలక నిత్యము నిలుచు సీయోను కొండవలెనుందురు. -కీర్తన 125.1

మరొక అనువాదము చెలవిచ్చునదేమనగా- మనము దేవునియందు విశ్వాసముంచినట్లయితే మనము ఓడిపోము- యువ్ యుల్ టి

ప్రియమైన సహోదర మరియు సహోదరీ-మణులారా, దేవుడు మీ పరిస్థితులను ఎరుగును. ప్రభువు ఎంతటి దయాళుడో రుచి చూచి ఎరుగుడని నేను విమ్ములను ప్రోత్సహించుచున్నాను.

మన విశ్వాసము దేవునియందు ఉన్నప్పుడు, గాలులు వీచవచ్చును, మరియు పరిస్థితులు మారవచ్చును - అయితే మన పునాది కదలకుండ నిలిచియుండును ఏలయనగా మన ఆశ్రయము నమ్మదగినదిగా నిలిచియుండును.

మరొక ఆశ్రయపురము.

అబద్ధముల ఆశ్రయపురము!

అయితే మరొక ఆశ్రయపురము గురించి బైబిల్ మనలను హెచ్చరిస్తుంది- అబద్ధపు ఆశ్రయపురము.

యెషయా 28:15 చెలవిచ్చునదేమనగా:

... అబద్ధములను మాకు ఆశ్రయముగా చేసికొంటిమి మాయకింద దాగియున్నాము.

దేవుడిని వారి ఆశ్రయపురముగా చేసుకొనుటకు ఐదులు, ప్రజలు వారిని తుదకు రక్షించలేని వాటియందు వారి విశ్వాసమును తరచుగా ఉంచుచున్నారు.

అబద్ధమునకు జనకుడు ఎవరో మనము ఎరుగుదుము.

శాశ్వత భద్రతను అనుగ్రహించుటలో సామర్థ్యములేని, బలహీనమైన, తాత్కాలికమైన-వాటియందు విశ్వాసముంచునట్లు ప్రజలను ప్రోత్సహించుమను సాతాను మానవజాతిని మోసము చేయుచున్నది.

మన అబద్ధపు ఆశ్రయపురములుగా మారు మరికొన్ని విషయములు ఏవిటి?

సంపద, కీర్తి, విద్య, అధికారము, స్నాయి, తలాంతు, సఫలత, సంబంధములు, భౌతికపరమైన విషయాలు మరియు ఇతర అనేక విషయాలు.

పై విషయములలో ఏవియు తప్పనిసరిగా చెడ్డవి కావు.

దేవుడిని మన ఆశ్రయముగా చేసుకొనుటకు బదులుగా పైన తెలిపిన వాటిని మన ఆశ్రయముగా చేసుకున్నప్పుడు అపాయము వచ్చును.

సృష్టికర్త స్థానములో ఏదైనా పెట్టుచేసుకొన్నట్లయితే, అది అబద్ధపు ఆశ్రయము అవుతుంది.

అది అబద్ధముల ఆశ్రయపురము అవుతుంది. మరియు ప్రతి అబద్ధపు ఆశ్రయపురము తుదకు విఫలమవుతుంది.

యెషయా 28:17-18 మొలకువను తెలిపే చిత్రమును మనకు ఇస్తుంది.

నేను న్యాయము కొలనూలుగాను నీతి మట్టపుగుండుగాను పెట్టెదను వడగండ్లు మీ మాయాశరణ్యమును కొట్టివేయును దాగియున్న చోటు నీళ్లచేత కొట్టుకొనిపోవును. మరణముతో మీరు చేసికొనిన నిబంధన కొట్టివేయబడును పాతాళముతో మీరు చేసికొనిన ఒడంబడిక నిలువదు.

అబద్ధముమీద నిర్మించబడిన ప్రతిదీ తుదకు పాడైపోతుంది.

అయితే దేవునికి స్తోత్రము- మనము ఎంతో మేలైనదానిని కలిగియున్నాము!

మనము సజీవుడైన రక్షకుని కలిగియున్నాము.

మనము విశ్వయమైన పునాదిని కలిగియున్నాము.

మనము మూలరాయిని కలిగియున్నాము- ప్రభువైన యేసుక్రీస్తు.

యెషయా 28:16 చెలవిచ్చునదేమనగా:

- సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే అది పరీక్షింపబడిన రాయి అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది విశ్వసించువాడు కలవరపడడు.

ఎంతటి వ్యత్యాసము!

అబద్ధముల ఆశ్రయపురము పాడైపోతుంది.

అయితే క్రీస్తునందు మనము కలిగియున్న ఆశ్రయము ఎప్పటికిని విఫలత చెందదు.

ఎక్కడ లేక నేడు మన ఆశ్రయపురము ఏమిటి?

మనము అర్థము చేసుకొనవలసిన ప్రాముఖ్యమైన సంగతి ఉన్నది.

ఆశ్రయపురమునకు పారిపోయిన వ్యక్తి పట్టణము లోపలే నిలిచియుండాలి. అతడు ఉద్దేశపూర్వకముగా దాని సరిహద్దులలో నుండి బయటకు వెళితే, అతడు తనను తాను ప్రమాదములో ఉంచుకుంటాడు.

అదే విధముగా, విశ్వాసులుగా, మనము క్రీస్తునందు నిలిచియుండుటకు నేర్చుకోవాలి.

ప్రభువైన యేసుక్రీస్తు ఈ విధముగా చెప్పాడు:

నాయందు నిలిచియుండుడి, నేను మీయందు నిలిచియుందును... యోహాను 15:4.

మనము శ్రమలో ఉన్నప్పుడు దేవుని యొద్దకు పరుగెత్తుకొని వచ్చి తరువాత అనగా ప్రమాదము ముగిసిన తరువాత మన పాత మార్గములకు తిరిగినట్లయితే మన భద్రతను అయనయందు కనుగొనలేము.

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Rush for admission!
Medium :Tamil (Part Time)
Hindi (Part Time)
Diploma in Theology &
Bachelor of Theology
Qualification :
10th Standard & above
Contact :
The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 57 years

MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikaans.
3. **BIBLECOR** - Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Branch Churches: Santhoshapuram, Balaji Nagar & Velachery
7. Great Commission Partners (Network of Pastors)
8. Training Programmes – Seminars & Retreats
9. Crusades
10. Literature Distribution and Follow Up
11. Gospel Printing Press - Publications
12. St. Paul's Matriculation School - Village English High School
13. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
14. **Early Morning Service : 5.30 a.m. Sunday**
15. **Preliminary Service : 8.00 a.m. Sunday**
16. **Tamil Service : 8.30 a.m. Sunday**
17. **Children School : 11.00 a.m. Sunday**
18. **Youth Meeting : 11.00 a.m. Sunday**
19. **Elders for Christ Meeting : 11.00 a.m. Sunday**
20. **Fellowship Lunch : 01.00 p.m. Sunday**
21. **Telugu Service : 4.00 p.m. Sunday**
22. **Hindi Service : 5.00 p.m. Sunday**
23. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
24. Feedback Time : 8.00 p.m. Sunday
25. Women's Prayer : 5.30 p.m. Wednesday
26. Men's Prayer : 7.00 p.m. Friday
27. Discipleship Meeting : 6.00 p.m. Saturday
28. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
29. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
30. Workers Meeting : 5.30 p.m. First Saturday
31. Parents' Prayer : 4.00 p.m. First Sunday
32. Night Prayer : 9.30 p.m. Third Friday
33. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
34. Holy Communion : Second Sunday Service
35. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
36. Staff Devotion : 9.00 a.m. daily
37. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి అదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

Account Name	:	**ECHO OF HIS CALL EDUCATIONAL TRUST**
Account Number	:	**1023 2923 805**
Bank Name	:	**STATE BANK OF INDIA**
Branch	:	**TRIPLICANE, CHENNAI - 600 005**
IFSC Code	:	**SBIN 0000249**
SWIFT Code	:	**SBI NIN BB 455**

ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును నమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సుకరుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరపరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

The Chairman, Nehemiah Bible College,
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.



దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

...నేను శ్రమలపాలై దీనుడనైతిని ప్రభువు నన్ను తలంచుకొనుచున్నాడు (కీర్తన 40:17)

నుమారు 50 సంవత్సరముల క్రితము, ఒక గొప్ప ఉజ్జీవ సభ చెన్నైలో నిర్వహించబడెను. దక్షిణాధికానుండి కొంతమంది ప్రసంగీకులు వచ్చారు. దేవుడు వారి ద్వారా గొప్ప ఆశ్చర్యకార్యములు జరిపించాడు. అధిక సంఖ్యలో ప్రజలు ఆశ్చర్యకార్యములకు సాక్ష్యులై మొదటిసారి వారి జీవితములలో యేసుక్రీస్తు యొక్క సువార్తను విన్నారు. నేను స్వతహాగా వారికి సహాయము చేయు పనివాడిగా ఉంటిని.

చివరికోజు సభ ముగిసిన తరువాత, అతిథులు మరియు సభలను విజయవంతముగా నిర్వహించుటలో సహాయము చేసిన పనివారు ఒక చిన్న సమావేశమును ఏర్పాటు చేశారు. అకస్మాత్తుగా, దక్షిణాధికాకు చెందిన ముఖ్య అతిథి నన్ను పిలిచి మరియు నా గురించి విచారించి, వ్యానర్లను అతికించుటలో, నూతన స్నేహితులను స్వీకరించుటలో మరియు ఉజ్జీవ సభల కాలములో పాలుపంచుకొన్నవారికి సహాయము చేయుటలో నా కష్టమును మరియు నిజాయితీని మెచ్చుకున్నాడు.

అతడు తరువాత నేను ఎక్కడనుండి వచ్చాను మరియు భారతదేశములోనుండి తిరిగి బయలుదేరు సమయము అనగా మరుసటి దినము తెల్లవారుజామున 4 గంటలకు నేను విమానాశ్రయము వద్ద అతనిని కలవటానికి వీలవుతుందా అని అడిగారు. తెల్లవారుజామున విమానాశ్రయము చేరుటకు నాకు అది చాలా ముందు అవుతుందని నేను అతనితో చెప్పాను. ఏలయనగా నేను చాలా పాత సైకిలును కలిగియుంటిని అది కూడ నా ఇంటి నుండి విమానాశ్రయమునకు రావడానికి మంచి స్థితిలో లేకుండెను. నా ఇంటినుండి విమానాశ్రయమునకు 25 కిలోమీటర్లు దూరము ఉండెను.

వెంటనే, అతడు చుట్టు చూచి ఈ పట్టణములో గొప్ప సువార్తికుడిని నేను కనుగొన్నాను అని చెప్పి, అతడు ఎవరో కాదు సహోదరుడు. శ్యామ్ సెల్వ రాజ్ అని నాతో చెప్పాడు. అతడు స్వతహాగా చాలా మంచి పని చేయుట నేను చూశాను మరియు అతనిలో నేను కొన్ని ప్రశ్నేతరములను చూశాను. నేను భారతదేశమునుండి వెళ్లకమునుపు విమానాశ్రయము దగ్గర అతనితో నేను కొంత సమయమును గడపాలని అనుకొనుచున్నాను. అయితే అతడు చేద స్థితిలో మరియు కేవలి దినమున తెల్లవారుజామున విమానాశ్రయమునకు రావడానికి సరియైన పరిస్థితులు లేని కారణమున, మీరు నాకు వీడ్కోలు చెప్పుటానికి విమానాశ్రయమునకు కేవలి దినమున వచ్చు సమయములో మీతో పాటు అతనిని తీసుకొని వస్తే నేను సంతోషిస్తాను. అయితే సువార్తికుడు నామీద కోపపడి ముఖ్య అతిథితో, ఈ వ్యక్తిని నా కారులో తీసుకొని రావడానికి స్థలము లేదు. విమానాశ్రయమునకు అతడు రాకుండ ఉంటే మంచిది. ముఖ్య అతిథి అతనితో, విమానాశ్రయమునకు నీతో పాటు రావడానికి ఎవరైనా ఉన్నారా? అని అడిగాడు. అప్పుడు నాతో ఎవరు రావడము లేదు అని చెప్పాడు, అయితే నేను ఈ సేవకుడికి సహాయము చేయలేను.

దేవుని సేవకుడు, ముఖ్యఅతిథి ఈ మాటలు వినుటకు నిజముగా ఆశ్చర్యమునకు గురియయ్యాడు... అతడు నన్ను పిలిచి నా తలమీద తన చేతులు ఉంచి దేవునికి కన్నీళ్లతో ఈ విధముగా ప్రార్థన చేశాడు - దేవా ఈ మీ సేవకుడికి ఈ లోకసంబంధమైన ఆశీర్వాదములను కూడ అనుగ్రహింపుము. అతడు తరువాత నాతో, నా సహోదరుడవైన శ్యామ్, నేను ఈ రోజు సేవించుమన్న గొప్ప దేవుడి యొక్క దీన సేవకుడవని నేను ఎరుగుదును. మీమీద మరియు మీ పరిచర్యమీద అభివృద్ధిని నేను పలుకుచున్నాను. నేను సేవించుమన్న దేవుడు ఇప్పుడే ఆకాశపు వాకిండ్లను విప్పి అనేక కార్లతో, మరియు భారతదేశములో పరిచర్యకు కావలసిన అన్ని ఇతర సౌకర్యములతో నింపును. కేవలి దినమున విమానాశ్రయమునకు ప్రయాణము చేయుచున్నప్పుడు తనతో పాటు నిన్ను తీసుకొని రావడానికి ఇష్టపడని వ్యక్తిని నీవు ద్వేషించబోతడు.

ఈ అనుభవము నాకు బాధను ఇవ్వలేదు. అయితే తన సేవకుడి ద్వారా తాను పలికించిన ఆశీర్వాదపు మాటలనిరకు నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. దినములు గడిచాయి. అయితే నన్ను దేవుడు తన మనస్సులో ఉంచుకొనుటలో నమ్మదగినవాడు. తరువాత, దేవుడు నన్ను వాహనములతో మరియు తన పరిచర్యకు కావలసిన పరికరములతో ఆశీర్వదించాడు. తరిన సమయములో, అయన నన్ను మరియు నా సహకారులను ఆశీర్వదించాడు ఎట్లనగా మేము అదే విమానాశ్రయమునకు అనేకసార్లు మా స్వంత వాహనములను ఉపయోగించి ప్రయాణము చేశాము. ఎంతటి అద్భుతమైన దేవుడిని మనము కలిగియున్నాము? అదే దేవుడు ఇంకను సజీవముగా ఉన్నాడు. అయన నిన్ను, నేడు మరియు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు.

నా ప్రియమైన పదువరి, మీ తలమీది అభిషేకమును ఇతరులు గుర్తించనప్పుడు నీవు అసౌకర్యముగా ఉంటున్నావా? నీ దీనస్థితిని చూచి నీవు నిరుత్సాహపడుచున్నావా? నీ స్వంత ప్రజలచేత మీరు తిరస్కరణ చూపబడుతున్నారా?

దేవుడు సెలవిచ్చునదేమనగా, మీ హృదయములను కలవరపడనియ్యకుడి.... మిమ్ములను అనాథలనుగా విడువను. నేను మీ యొద్దకు వచ్చెదను. (యోహాను 14:1,18). అయన చిత్తములో జీవితమును జీవించుము.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

6వ పేజీ తరువాయి భాగము

దేవునితో సంబంధము కలిగియుండుట ప్రాముఖ్యమైనది మరియు అదే విధముగా సంఘము మరియు సంఘకాపరితో సంబంధము కలిగియుండుట కూడ ప్రాముఖ్యమైనదే.

మనము అయనయందు నిలిచియుండుటకు పిలువబడ్డాము.

దేవుడు మనకు తన సంఘమును కూడ బహుమానముగా ఇచ్చాడు - ఎక్కడైతే మనము బలపరచబడతామో, ప్రోత్సహించబడతామో, సరిదిద్దబడతామో, ప్రార్థించబడతామో మరియు సహకరించబడతామో ఆ అత్యసంబంధమైన కుటుంబమును ఇచ్చాడు.

నేటి ప్రపంచములో, సంఘమునకు హాజరగుట మరియు అత్యసంబంధమైన బాధ్యత కొన్నిసార్లు కాలము గడచినవిగా లేక అవసరము లేనివిగా చూడబడుచున్నాయి.

అయితే దేవుని రూపకల్పన వేరుగా ఉంటుంది.

మనము ఒకరికొకరము అవసరమై యున్నాము.

బైబిలును విశ్వసించు సంఘమునందు వేరుపారి ఉండుట అనేది చాలా ప్రాముఖ్యము మరియు దైవభక్తి కలిగిన అత్యసంబంధమైన నాయకత్వము మరియు కాపరి జాగ్రత్త క్రింద ఉండుట అనేది కూడ చాలా ప్రాముఖ్యమైనది. మనతో కలసి ప్రార్థించు ప్రజలను, ప్రోత్సహించు వారిని, మనతో దేవుని మాటలను మాట్లాడు వారిని మరియు అక్కజ సమయములో మనతో మరియు మన కుటుంబములతో నిలిచే ప్రజలను మనము అక్కజ కలిగియున్నాము.

మనము ఒంటరిగా ప్రయాణము చేయుటకు ఎప్పటికిని రూపింపబడలేదు.

ఆశ్రయపురము అను స్థలమును కలిగియుండుట అనగా అర్థమేమిటి?

ఆశ్రయపుర పట్టణములనుండి మనము నేర్చుకొన గలిగే పాఠములను మనకును మనమే జ్ఞాపకము చేసుకుందాము.

1. అనుకోకుండ మరణమునకు కారణమైయిన వ్యక్తి సురక్షితమైన స్థలమునకు పారిపోగలడు.
2. విషయము చక్కగా తీర్చుతీర్చబడులాగున పట్టణము కాపుదలను అన్వగ్రహించినది.
3. ప్రవేశారము తీర్చుకొనే వ్యక్తి ఊరక పట్టణములో ప్రవేశించి వ్యక్తియొక్క ప్రాణమును తీసుకొనలేడు.
4. కాపుదల సరిహద్దులను కలిగియున్నది. వ్యక్తి పట్టణములోనే నిలిచియుండాలి.
5. ప్రధానయాజకుడు మరణము వరకు కాపుదల నిలిచియుంటుంది.
6. ఆ వ్యక్తి చేసిన ప్రార్థన ఏమై ఉంటుందని మీరు భావిస్తున్నారు? బహుశా ప్రధాన యాజకుని దీర్ఘాయువు కోసం చేసిన ప్రార్థన అయి ఉంటుందా? తన వారసత్వానికి తిరిగి చేరుకోగలిగే రోజు కోసం అతడు ఎంతగానో పరితపించి ఉంటాడు కదా!

ఒక్కొక్క విశ్వాసులైన మనకు చిత్రము చాలా అద్భుతముగా మారుతుంది.

కృతజ్ఞతగా, మనము కేవలము ఆరు ఆశ్రయపుర పట్టణములకే పరిమితము కాము.

మనము అపరిమితముగా గొప్పగా ఉన్నదానిని కలిగియున్నాము.

మన ఆశ్రయపురముగా మనము ప్రభువైన యేసుక్రీస్తును కలిగియున్నాము!

బైబిల్ తెలిపిచ్చునదేమనగా:

...మన యెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణార్థులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణముచేసి వాగ్దానమును దృఢపరచెను.

మనము ఆశ్రయపురమునకు పరుగెత్తాము- అయితే లౌకికపరమైన పట్టణమునకు కాదు, ప్రభువైన యేసుక్రీస్తు వద్దకే.

ప్రభువైన యేసుక్రీస్తునందు!

* విశ్వాసముతో తన దగ్గరకు వచ్చు వారందరికీ అయన ఆశ్రయపురము.
* అయన ప్రేమ మరియు ఆహ్వానము ప్రజలందరికీ విస్తరించబడినది.
* అయన కాపుదల శాశ్వతమైనది కాదు, ఎలయనగా ఏ గొప్ప ప్రధానయాజకుడు నిరంతరము జీవించును.
* అయన మన కోట మరియు దుర్గము, శత్రువు మనలను తాకడు.
* అయన మన మూలరాయి మరియు స్థిరమైన పునాది - విమ్ములను ముట్టువాడు నా కన్నుగుడ్డును ముట్టినవాడని ప్రభువు తెలిపిచ్చుచున్నాడు.
* మనము అయనయందు విశ్వాసముంచినప్పుడు అయన మనలను కాపాడుటకు సమర్థుడు.
* మనము ఉద్దేశపూర్వకముగా పాపము చేసిన లేక చేయకపోయిన, దేవుడు మన ఆశ్రయపురమై యున్నాడు. ఏలయనగా అయన మన కొరకు చనిపోయాడు మరియు అయన రక్తము మనలను ప్రతి పాపము నుండి పవిత్రులనుగా చేయును, అయన కృప మనకు చాలినది.

మన పరిస్థితులు కష్టముగా ఉన్నయా లేవా అనునది ప్రశ్న కాదు.

మనము చేయవలసినదంతా ఏమనగా అయన యొద్దకు పరుగెత్తాలి, అయనయందు మనము ఆశ్రయపురమును, బలమును మరియు క్షేమమును కలిగియున్నాము.

అయన సన్నిధిలోనికి రమ్ము!

ప్రభువైన యేసుక్రీస్తు ఈ చక్కని ఆహ్వానమును మనకు ఇస్తున్నాడు:

నాయొద్దకు వచ్చు వానిని నేను ఎంతమాత్రమును త్రోసివేయను - (యోహాను 6:37).

ఏమి ఆహ్వానము!

ఈరోజు మీరు ఏ పరిస్థితిని ఎదుర్కొనుచున్నప్పటికి, మీరు ఎటువంటి యుద్ధ పోరాటము చేయుచున్నప్పటికి, మీ మట్టు ఎటువంటి భయము ఉన్నప్పటికి, మీ ముందు ఎంతటి అనిశ్చితత ఉన్నప్పటికి - దీనిని జ్ఞాపకము చేసుకొనుము.

మనము ఆశ్రయపురమును కలిగియున్నాము!

శాశ్వతమైన ఆశ్రయపురము కాదు.

సంపదమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు.

కీర్తిమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు.

విద్యమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు

అధికారముమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు

తలాంతుమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు.

మానవ బలముమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు.

మరియు ఖచ్చితముగా అబద్ధములమీద కట్టబడిన ఆశ్రయపురము కాదు.

మనము ప్రభువైన యేసుక్రీస్తును కలిగియున్నాము!

అయన మన ఆశ్రయపురము.
అయన మన కోట.
అయన మన దుర్గము.
అయన మన మూలరాయి
అయన మన స్థిరమైన పునాది.

మరియు ఏలయనగా మన గొప్ప ప్రధానయాజకుడు నిరంతరము నిలుచును, మన ఆశ్రయపురము నిరంతరము ఉండును.

కాబట్టి, ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, అయన పద్ధకు పరుగెత్తుదము. ప్రభువైన యేసుక్రీస్తును మీ ఆశ్రయపురముగా చేసుకొనుము. అయనయందు పూర్తిగా విశ్వాసముంచుము, అయనయందు నిలిచియుండుము.

మరియు జ్ఞాపకముంచుకొనండి:

ఆయన మన ఆశ్రయపురము!

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

OUR BANK DETAILS:

1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only)

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

OUR QR CODE:

ECHO OF HIS CALL

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

ప్రతిధ్వనింపు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

సంవత్సరవుకాలపు చందా : రూ॥ 100/- జీవితకాలపు చందా : రూ॥ 2000/-

ప్రతిధ్వనింపు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనింపు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనింపు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనింపు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ (శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనింపుపిలుపు అనుక్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

ECHO OF HIS CALL

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"
on 6th NOVEMBER, 2026
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

JESUS LOVES YOU!

To

GOD BLESS YOU!

Owned and published by S. Sam Selva Raj from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by S. Sam Selva Raj at Echo of His Call Printers, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: S. Sam Selva Raj.